గ్రామాభివృద్ధి ప్రగతికి మూలం

● పంచాయతీరాజ్‌శాఖ డైరెక్టర్ సృజన

ఇటిక్యాల, నవంబర్ 26: గ్రామాభివృద్ధి ప్రగతికి మూలస్తంభం వంటిదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ సృజన పేర్కొన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలు, రాజ్యాంగదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలో స్వయం ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషిచేస్తానన్నారు. రైతులకు ఉపయోగపడే పనులు, వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టేలా కృషి చేసినప్పుడే వలసలు ఆగిపోతాయన్నారు. అంతకుముందు గ్రామంలో ఉపాధి హామీలో నిర్మించనున్న కాటిల్‌షెడ్‌కు భూమిపూజ చేశారు. అనంతరం మల్టీపుల్ వర్కర్స్, వంద రోజులు పూర్తి చేసుకొన్న ఉపాధి కూలీలను సన్మానించారు. గ్రామానికి కోడలిగైన తాను తనవంతుగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయసంస్థ జిల్లా చైర్మన్ శ్రీనివాసులు, పీఆర్ ఈఈ దామోదరరావు, జెడ్పీ సీఈవో కాంతమ్మ, డీఈ సలీం, ఎంపీడీవో అజర్‌మహ్మద్ మొయుద్దీన్, ఎంఈవోలు అమీర్‌పాషా, వెంక టేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

'పనుల జాతర'లో పాల్గొన్న పీఆర్ డైరెక్టర్

పెబ్బేరు, నవంబర్ 26: రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన మంగళవారం పెబ్బేర్ మండలంలో పర్యటించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు, రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనుంపల్లిలో చేపట్టిన మన ఊరిలో పనుల జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేంద్రమ్మకు ప్రభుత్వం మంజూరు చేసిన పశువుల పాక పనులను ప్రారంభించారు. అలాగే, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో యాదయ్య, డీఆర్డీవో ఉమాదేవి, మండల ప్రత్యేకాధికారి నాగేంద్ర, డీఏ తోవో రఘునా థ్‌రెడ్డి, ఎంపీడీవో రవీంద్ర, పీఆర్ ఈఈ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాలలో మాట్లాడుతున్న రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ చౌరస్తా, నవంబర్ 26: ఉపాధి పథకం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. మంగళవారం ఉండవెల్లి మండల కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. కార్యక్రమంలో భాగంగా పశువుల పాకలు, కోళ్ల ఫారం షెడ్లు, నీటి తొట్లు, వర్మీ కంపోస్ట్, కంపోస్ట్, ఇంకుడు గుంత నిర్మాణాలు, అంగన్‌వాడీ భవన నిర్మాణాలు, మరుగుదొడ్లు, చెక్ డ్యాంలు, మెటల్ రోడ్లు, పాంపండ్లు, వర్షం నీటి నిల్వ తొట్లు వంటి పనులు చేపట్టేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రగాఢ సానుభూతి

ఉండవెల్లి మండలంలోని పుల్లూరుకు చెందిన ఆలయ మాజీ ధర్మకర్త నీలప్ప మాతృమూర్తి శివమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. ఎమ్మెల్యే విజయుడు ఆమె ఇంటికి చేరుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతకుముందు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

పోలీస్ పహారాలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

బీరెల్లిలో కొనుగోలు కేంద్రం వద్ద పహారా కాస్తున్న పోలీసులు

గద్వాల రూరల్, నవంబర్ 26: మండలంలోని బీరెల్లిలో మంగళవారం పోలీసు పహారాలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. కేంద్రం ఏర్పాటులో అధికార పార్టీలో రెండువర్గాలు బాహాబాహీకి దిగగా అధికారులు ఎమ్మెల్యే వర్గం వారికి అనుమతించారు. ఒక సీఐ, ముగ్గురు ఎస్సైలు, 15మంది కానిస్టే బుళ్లతో పాటు ఎస్సీ ఇంటలిజెన్స్ పోలీసులు బందోబస్తుగా ఉన్నారు. గురువారం జరిగిన ఘర్షణ పునరావృతం కాకుండా అధికారులు గ్రామ సమాఖ్య సూచించిన సంఘంతో ప్రారంభించేందుకు మంగళవారం ఏర్పాట్లు చేశారు. ముందు జాగ్రత్తగా కొనుగోలు కేంద్రం వద్ద సీఐ శ్రీను తోపాటు, ఎస్సైలు, పోలీసులు పహారా కాశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో చంద్రకళ, ఏపీఏం సుజాత కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేశారు.. జెడ్పీ మాజీ వైస్ చైర్ పర్సన్ సరోజమ్మ, రమేశ్ నాయుడు, రాధాకృష్ణారెడ్డి, జయమ్మ, నీలేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఇథనాల్' నుంచి రైతులను ఆదుకోవాలి

తాసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎఫ్‌పీవో సభ్యులు

రాజోళి, నవంబర్ 26: మండలంలోని పెద్ద ధన్వాడలో ఏర్పాటుకు సిద్ధమైన ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేసి రైతులను ఆదుకోవాలని ఫార్మర్స్ కంపెనీ లిమిటెడ్ సభ్యులు పేర్కొన్నారు. మండలంలోఎఫ్‌పీవో కంపెనీలో 600 మంది రైతులు సభ్యత్వం పొంది ఉన్నారని.. ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఆ కంపెనీ వ్యర్థాల వల్ల నష్ట పోకాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ విషయమై మంగళవారం సంఘం సభ్యులు తాసీల్దార్ వినతి పత్రం అంద జే కంపెనీ అనుమతులను రద్దు చేసేలా ఉన్నతా ధికారులకు సమాచారం అందించాలని కోరారు.

రాజ్యాంగంతోనే స్వేచ్ఛా ఫలాలు

ఎంఏఎల్‌డీ కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

గద్వాలటౌన్, నవంబర్ 26: స్వాతంత్ర్య స్వేచ్ఛా ఫలాలు రాజ్యాంగంతోనే అందరికీ అందుతున్నాయని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కలందర్ బాషా అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిషత్ చైర్మన్ డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రమోహన్, రాధిక, శ్రీనివాస్, హరినాగభూషణం, సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

ఖిల్లాఘణపురం, నవంబర్ 26: హైదరాబాద్ సిటీ గిరిజన ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని వీరేచనాలు, వాంతులతో 20 రోజులపాటు మెరుగైన చికిత్స అందక సోమవారం రాత్రి మృతి చెందిన విద్యార్థిని మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలని జిల్లా ఓబీసీ కార్యదర్శి ఆశన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసిఫాబాద్ జిల్లా వాకిడికి చెందిన గిరిజన విద్యార్థిని చౌదరి శైలజ (14) హైదరాబాద్ సిటీ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతూ.. కలుషిత ఆహారం తిని మృతి చెందడం బాధాకరమన్నారు. శైలజ మరణానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తూ కుటుంబానికి నష్టపరిహారంతో పాటు కుటుంబంలోకి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కన్ను లేకపోయినా పింఛన్ ఇస్తలేరు

వడ్డేపల్లి, నవంబర్ 26: వికలాంగుల పింఛన్ మంజూరు విషయంలో శాతాన్ని బట్టి ఎంపిక చేస్తామని చెప్పి సదరం క్యాంపుల్లో అర్హులకు శాతం సరిగ్గా వేయకుండా ఇబ్బంది దుకు గురిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని జూలేక తండాకు చెందిన హరిజన్ 38ఏండ్ల లవన్నకు కుడి కన్ను లేనం దున వికలాంగుడిగా గుర్తించి బీఆర్ఎస్ ప్రభుత్వం పింఛన్ మంజూరు చేసి మూడేండ్ల ఇచ్చింది. తర్వాత రెన్యూవల్ కోసం వెళ్తే అనర్హుడవంటూ పింఛన్ రద్దు చేశారు. నాటినుంచి నేటివరకు పింఛన్ రాక పోవడంతో కార్యాలయాల చుట్టూ, అర్హత శాతం రాసే వారిచుట్టూ మీసేవ సెంటర్ల చుట్టూ, సదరం క్యాంపుల చుట్టూ తిరుగుతూ సుమారు 30వేలు ఖర్చు చేసుకున్నాడు. ఆస్తి లేదు, ఇల్లు లేదు, కన్ను లేదు. పేద దళితుడైన లవన్నకు వికలాంగ పింఛన్ ఇప్పించాలని ప్రభుత్వాన్ని, అధికారులను వేడుకుంటున్నాడు. అలాగే వడ్డేపల్లి మండలంలో 430 మంది వికలాంగులు పింఛన్ పొందుతున్నారు. వారికి కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు పెంచుతామని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట మండ లాధ్యక్షుడు కృష్ణ డిమాండ్ చేశారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నిరసనలు చేపట్టామన్నారు.

ఆవేదన వ్యక్తం చేస్తున్న లవన్న

పారదర్శకంగా ఈవీఎంలు

వనపర్తి టౌన్, నవంబర్ 26: ఎన్నికల నిర్వహణలో ఉపయోగిస్తున్న ఈవీఎంలు అత్యంత సురక్షిత వైఖరిగా సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించిందని కలెక్టర్ ఆదర్శ్ సురభి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈవీఎంలు ట్యాంపరింగ్ చేయవచ్చని పేర్కొంటూ ఇటీవల సుప్రీం కోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారని, ఈ కేసును విచారించిన సుప్రీం కోర్టు ధర్మాసనం దానిని కొట్టివేస్తూ సంచలన తీర్పును వెలువరించిందని తెలిపారు. నాయకులు ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంలు కరెక్ట్ అని చెప్పడం, ఓటమి పాలైనప్పుడు మాత్రమే ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేయడం సరైనదని కాదని తీర్పు ఇచ్చిందని చెప్పారు. ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రియ, భారత ఎన్నికల సంఘంపై నమ్మకం కలిగి ప్రజా స్వామ్య ప్రాతిపదికన నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు.

రేపు జాబ్ మేళా

గద్వాల రూరల్, నవంబర్ 26: ఈనెల 28న నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా ధికారి ప్రియాంక అన్నారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం తరపున డైరెక్టర్, బీసీ స్టడీ సర్కిల్ సహకారంతో ఈనెల 28న బీసీ స్టడీ సర్కిల్‌లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వినూత్న ఫుట్ లైజర్స్(అబ్బాయిలకు), ప్రథం ఫౌండేషన్ (అమ్మాయిలకు) ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పదోతరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకొని ఉండాలని ఐటీఐ నుంచి ఎలక్ట్రిషియన్ ఇతర వృత్తుల్లో శిక్షణ పొందినవారు పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. మరిన్ని వివరాలకు 6303430789, 8309921730 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

కలెక్టర్లు బాధ్యతలు తీసుకోవాలి

వనపర్తి టౌన్, నవంబర్ 26: ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడమే కాకుండా రైతుల ఖాతాల్లో నగదు జమ చేసే విధంగా కలెక్టర్లు బాధ్యత వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించినట్లు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పేర్కొన్నారు. సీఎస్ శాంతికుమారి మంగళవారం కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారన్నారు. సన్నరకం ధాన్యానికి బోనస్ రైతు ఖాతాల్లో జమ చేయాలని సీఎం ఆదేశించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలులో సమస్యలున్నా, మిల్లర్ల విషయంలో ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేవిధంగా ఆదేశించినట్లు చెప్పారు. వనపర్తి జిల్లాలో 312 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 18,237 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 5,473 మంది రైతుల నుంచి సన్నరకం ధాన్యం కొనుగోలు చేసినట్లు అదనపు కలెక్టర్ చెప్పారు. అదేవిదంగా దొడ్డురకం సంబంధించి 12,946 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు.

రాష్ట్రస్థాయి రగ్బీకి ఎంపిక

ధరూరు, నవంబర్ 26: రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ శ్రీనివాసులు తెలిపారు. అండర్-14 విభాగంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన పోటీల్లో 9వ తరగతి తిరుమలేశ్, 8వ తరగతి ఉరుకుందమ్మ గద్వాల తరపున పాల్గొని ప్రతిభచూపింది. వీరు ఈనెల 30నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు. విద్యార్థులను జీహెచ్ఎం ప్రతాపరెడ్డి, ఇన్‌చార్జి హెచ్ఎం రాఘవేంద్ర, ఉపాధ్యాయ బృందం అభినందించినట్లు తెలిపారు.

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

మంగంపల్లిలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

పెద్దమందడి, నవంబర్ 26: రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మంగంపల్లిలో జీపీ, అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రూ.12కోట్లతో వివిధ అభివృద్ధి పనులు మొదలైనట్లు చెప్పారు. అనంతరం గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన చెక్‌డ్యాంను పరిశీలించారు. కార్యక్రమంలో పీఆర్ ఈఈ మల్లయ్య, డీఆర్డీవో ఉమాదేవి, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివా సగౌడ్, వైస్‌చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో సద్గుణ, టీఏ సత్యం, పీఆర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమన్యాయమే రాజ్యాంగ లక్ష్యం

● అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్

వనపర్తి టౌన్, నవంబర్ 26: ప్రతి పౌరుడికి ఆర్థిక, రాజకీయ, సామాజిక సమన్యాయం అందించడమే రాజ్యాంగ లక్ష్యమని అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లా ప్రజలకు శుభ కాంక్షలు తెలిపారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికను కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య , గణతంత్ర భావాలకు అనుగుణంగా నడుచుకుందామని చెప్పారు. భారత రాజ్యాంగం భారతీయ జీవన విధానానికి ప్రతీక అని కొనియాడారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేస్తున్న అదనపు ఎస్పీ

వంటగది నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

గద్వాల రూరల్, నవంబర్ 26: వసతి గృహాల్లో పారిశుధ్యం తోపాటు వంటగది, స్టోర్ రూమ్ నిర్వహణ బాగుండాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం పుటా శ్లిల్లలోని గిరిజన సంక్షేమ శాఖ వసతిగృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వసతి గృహాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు వారికి మంచి ఆహారం, మెరుగైన ఆరోగ్యం, విద్య సౌకర్యం కల్పించేందుకు వసతి గృహంలో మంచి సదుపాయాలు కల్పించాలన్నారు. వసతి గృహాల నిర్వహణలు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా మంచి భోజనంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం భేష్

మానవపాడు, నవంబర్ 25: పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం చాలా బాగుందని.. ప్రతిరోజూ ఇలాగే అందించాలని వంట ఏజెన్సీ సభ్యులను ఎంఈవో శివప్రసాద్ ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈవో పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేశారు.

కేటీదొడ్డి మండలంలో..

కేటీదొడ్డి, నవంబర్ 26: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో వెంకటేశ్వర్‌రావు సూచించారు. మండలంలోని ఇర్కిచేడు, ఇర్కిచేడు పాఠశాలలను మంగళవారం సందర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్‌పీ యుగంధర్ తదితరులు ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మదనాపురం, నవంబర్ 26: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మిషేక్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. కాస్మోటిక్ బిల్లులు, చలికాలం స్వెట్టర్లు, షూస్, బెడ్‌షీట్స్ విద్యార్థులకు అందజేసినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పరమేశ్ తెలిపారు.

భోజనాన్ని పరిశీలిస్తున్న వెంకటేశ్వర్లు

భోజనశాలను పరిశీలిస్తున్న విజిలెన్స్ కమిటీ సభ్యులు

పదో పటాలంలో రాజ్యాంగ దినోత్సవం

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 26: ఎర్రవల్లి చౌరస్తాలోని పదోపటాలంలో కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే సాయుధ చైతన్య పాఠశాలలో హెచ్ఎం షాషావలి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్‌లు సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, ఆర్ఐలు వెంక టేశ్వర్లు, రాజు, ఆర్పీ సింగ్, రమేశ్‌బాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో..

గద్వాల అర్బన్, నవంబర్ 26: భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాల్లో ఎంతో గుర్తింపు ఉన్నదని జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఎస్సీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ సీఐ నాగేశ్వర్‌రెడ్డి, ఎస్సీ, డీసీఆర్బీ, సీసీఎస్ ఎస్సైలు శ్రీనివాస్, రజిత, విజయ్ కుమార్, సీసీ లోహిత్ కుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్ ఉన్నారు.

పదోపటాలంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కమాండెంట్ సాంబయ్య

బాధ్యతలు నెరవేర్చాలి

● జడ్జిలు కుషా, గంటా కవితాదేవి

గద్వాల అర్బన్, నవంబర్ 26: దేశ పౌరులుగా హక్కుల తోపాటు బాధ్యతలను నెరవేర్చాలని జడ్జిలు కుషా, గంటా కవితాదేవి పేర్కొన్నారు. జాతీయ న్యాయ, రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలోని కోర్టు కార్యాలయం తోపాటు వివిధ కాలేజీల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జడ్జి ఉదయ్‌నాయక్, న్యాయవాదులు ఉన్నారు.

రాజ్యాంగంతో ప్రతిఒక్కరికీ స్వేచ్ఛ

అలంపూర్, నవంబర్ 26: భారత రాజ్యాంగంతోనే సమాజంలోని ప్రతిఒక్కరికీ స్వేచ్ఛ లభించిందని అలంపూర్ సివిల్ జడ్జి మిథున్ తేజ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి హాజరై మాట్లాడారు. రాజ్యాంగంలో ప్రతి వ్యక్తికి సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించిందన్నారు. విద్యార్థి దశ నుంచే రాజ్యాంగం కల్పించిన మౌలిక సుత్రాలపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేశ్‌కుమార్, ప్రిన్సిపాల్ పద్మావతి, న్యాయవాదులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జిలు కుషా, గంటా కవితాదేవి

అలంపూర్‌లో మాట్లాడుతున్న జడ్జి మిథున్ తేజ

సీఐడీ, సీబీఐ, ఏసీబీకి పరిహారం డబుల్ క్లెయిమ్ కేసు సిఫారసు

గద్వాల అర్బన్, నవంబర్ 26: నెట్టెంపాడు ఎత్తిపోతలు, జూరాల హైడల్ ప్రాజెక్ట్‌లో ముంపునకు గురైన భూముల వ్యవహారంలో బాధితుల పేరిట ఓ కోర్టు అధికారి పరిహారాన్ని డబుల్ క్లెయిమ్ చేసి రూ.కోట్లు కుప్పేసుకున్న ఘటన జిల్లాలో కలకలం సృష్టించింది. ఇందులో కోర్టు సూపరింటెండెంట్ కీలకపాత్ర ఉందని తేలడంతో పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి విచారించారు. రూ.3కోట్లమేర కాజేసినట్లు విచారణలో వెల్లడైంది. కోర్టు సూపరింటెండెంట్ కొన్ని రోజులు అదృశ్యమై ఈ మధ్యనే కోర్టులో ప్రత్యక్షం కాగా.. జడ్జి ఆదేశాల మేరకు రిమాండ్ విధించారు. ఇందులో ఎవరి పాత్ర ఎంత ఉందనే కోణంలో సూపర్ డెంట్‌ను విచారిస్తే.. నిజాలు బయటపడే అవకాశం ఉందని పోలీసులు అంచనా వేసి జడ్జి సహకారంతో కస్టడీలోకి తీసుకునేందుకు విజ్ఞప్తి చేశారు. రెండుదఫాలు విచారించినా అతని నుంచి ఎలాంటి నిజాలు రాకపోవడంతో కేసును సీఐడీ, సీబీఐ, ఏసీబీకి అప్పచెప్పేందుకు జిల్లా పోలీసులు కసరత్తు మొదలు పెట్టినట్లు తెలిసింది. ఈ విషయంపై గద్వాల సీఐ శ్రీనివాస్ వివరణ కోరగా.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐడీ, సీబీఐ, ఏసీబీకి అప్పజెప్పేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని.. ఇప్పటికే ఆయా విభాగాల అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

నిబంధనలను పాటించాలి

● అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

ధాన్యం బస్తాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ఆత్మకూర్, నవంబర్ 26: మండలంలోని ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనలను పాటించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. మంగళవారం ఆయన తాసీల్దార్ షేక్‌చంద్‌పాషాతో కలిసి మండలంలోని పిన్నంచెర్ల, బాల కిష్టాపూర్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించి రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

వనపర్తి టౌన్, నవంబర్ 26: జిల్లా కేంద్రంలోని హరిజన వాడ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా న్యాయసేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జడ్జి రజిని హాజరై వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం రాజ్యాంగం విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖర్, న్యాయవాది కృష్ణయ్య, సఖి కేంద్రం నిర్వాహకురాలు కవిత తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పెయింటింగ్‌లో కన్సోలేషన్ బహుమతి



బహుమతి అందుకుంటున్న అక్షయ

మల్దకల్, నవంబర్ 26: కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నేతృత్వంతో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషీయన్సీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పెయింటింగ్ కాంపీటీషన్లో మండలంలోని అమరవాయి జెడ్పీ హెచ్ఎస్ విద్యార్థిని అక్షయ పాల్గొని కన్సోలేషన్ బహుమతి గెలుచుకున్నది. రూ.7500నగదు, ప్రశంసా పత్రాన్ని డైరెక్టర్ అబయ్ బాక్రే చేతుల మీదుగా అందుకున్నది. ఈ సందర్భంగా డ్రాయింగ్ టీచర్ వీరన్న, విద్యార్థినిని హెచ్ఎం నరేశ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మరియమ్మ ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వం హామీలు నెరవేర్చాలి

అమరచిం